ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 21.12.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. BRS ప్రభుత్వం సాగులో లేని భూములకు 22 వేల 600 కోట్ల రూపాయలు కేటాయించి రైతు భరోసా పథకాన్ని దుర్వినియోగం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు.
2. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ ఘటనలో సినీ ప్రముఖులు బాధ్యతారహితంగా ప్రవర్తించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. మానవత లేకుండా ప్రవర్తించరాదని ఆయన వారిని కోరారు.
3. ఐదు రోజుల శీతాకాల విడిది అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ఢిల్లీ తిరిగి వెళ్ళారు.
4. తొలి ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

--------------------------------

**CM_Raitu Bandhu**

పదేళ్ళ పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని దుర్వినియోగం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. రైతు భరోసాపై శాసనసభలో ఈ రోజు జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడుతూ గత

పాలకులు రైతు బంధు పథకానికి మొత్తం 72 వేల 817 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, సాగులో లేని భూములకు, గుట్టలు, లే-అవుట్లకు, జాతీయ రహదారులకూడా దీన్ని వర్తింపచేశారని విమర్శించారు. మొత్తం వ్యయంలో దాదాపు 22వేల కోట్ల రూపాయల మేర అనర్హులకు ఆయాచితంగా లబ్ది చేకూర్చారని అన్నారు. రైతు భరోసా పథకాన్ని తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని, ఇందుకు సంబంధించి ప్రధాన ప్రతిపక్షం నుంచి సలహాలు తీసుకుని విధివిధానాలను రూపొందించే ఆలోచనలో ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. రైతులను ఆదుకునేందుకే రైతు భరోసా పథకాన్ని తెస్తున్నామని, దీని అమలు విషయంలో ఎలాంటి అనుమానాలూ అక్కర్లేదని ఆయన చెప్పారు.

**DESK**

-------------------------

**CM_Cinema**

హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై సినీ ప్రముఖులు బాధ్యతారహితంగా వ్యవహరించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కనీస మానవత్వం చూపించాలేదని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు శాసన సభలో MIM సభ్యుడు అక్బరుద్దీన్ ఓవైసీ ఈ అంశం లేవనెత్తారు. దీనికి ముఖ్యమంత్రి సమామాధానమిస్తూ సినీ పరిశ్రమను ప్రోత్సహించాలని భావించి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రదర్శనలకు అనుమతి ఇచ్చిందని తెలిపారు. సినీ, రాజకీయ ప్రముఖులకు ప్రత్యేక చట్టాలు లేవని, రాజ్యాంగానికి లోబడే తమ ప్రభుత్వం నడుచుకుంటుందని ముఖ్యమంత్రి స్పష్టం

చేశారు. వ్యాపారాలు చేసుకునే వారు ప్రాణాలతో చెలగాటమాడితే ఒప్పుకోమని ఆయన హెచ్చరించారు. 'పుష్ప' సినిమా హీరో అల్లు అర్జున్ థియేటర్‌కి వచ్చేందుకు పోలీసులు అనుమతి ఇవ్వలేదని అయినా ఈ విషయాన్ని నటుడు భేఖాతరు చేసి రోడ్ షో చేసుకుంటూ థియేటర్‌కు వెళ్ళారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమయంలో ప్రజలు ఒక్కసారిగా దూసుకురావడంతో తోపులాట జరిగిందని ఆయన అన్నారు. ఈ తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోయిందని, ఆమె తొమ్మిదేళ్ల కుమారుడు కోమాలో ఉన్నాడని వెల్లడించారు. శాంతి భద్రతలు చేయి దాటే ప్రమాదముందని పోలీసు అధికారి చెప్పినా సినీ హీరో పట్టించుకోలేదని ముఖ్యమంత్రి చెప్పారు. అనంతరం డీసీపీ అరెస్టు చేస్తామని హెచ్చరించి హీరోను కారు ఎక్కించాల్సి వచ్చిందన్నారు.

**SDP**

--------------------------

**Rashtrapathi**

బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో 5 రోజుల శీతాకాల విడిది అనంతరం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ ఈ ఉదయం ఢిల్లీ తిరిగి బయలుదేరి వెళ్లారు. హకీంపేట్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి తిరుగు ప్రయాణం అయ్యారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి, రాష్ట్ర మహిళాభివృద్ధి శాఖామంత్రి D అనసూయా సీతక్క రాష్ట్రపతికి వీడ్కోలు పలికారు. పలువురు ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, DGP Dr. జితేందర్ సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్రపతి

బయల్దేరి వెళ్ళే ముందు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ రాష్ట్రపతి నిలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి కృష్ణుడి విగ్రహాన్ని బహూకరించారు. కురుక్షేత్రలో అంతర్జాతీయ గీతా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినందుకుగాను ఆయన రాష్ట్రపతిని అభినందించారు.

**MSL**

--------------------------------

**Vice-President**

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఈ నెల 25, 26వ తేదీలలో తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్న నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఈరోజు సచివాలయంలో ఉన్నతస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి 25వ తేదీన మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి ICAR-కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శిస్తారని, అక్కడే సేంద్రియ విధానంలో సాగు చేస్తున్న 500 మంది రైతులతో ముఖాముఖిలో పాల్గొంటారని శాంతి కుమారి తెలిపారు. 25వ తేదీ రాత్రి ఆయన కాన్హా శాంతివనంలో బస చేస్తారని చెప్పారు.

**DESK**

-------------------------

**ఉపరాష్ట్రపతి పర్యటన**

కాగ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటన కార్యక్రమానికి పోలీసు,వైద్య,ఆర్ అండ్ బి,ఇతర శాఖ ల సమన్వయంతో పని పనిచేస్తామన్నారు ట్రాఫిక్ నియంత్రణ చేసి, పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రంలో ఉపరాష్ట్రపతి సేంద్రియ వ్యవసాయంపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి , రైతులతో నేరుగా మాట్లాడతారని కల్లెక్టర్ వివరించారు.

**PTC/MEDAK**

------------------------------

**GST MEETING-JAISALMER**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో ఈరోజు 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి జరుగుతోంది. ఈ సమావేశంలో వస్తు సేవల పన్నుకు సంబంధించిన కీలక అంశాలపై చర్చలు జరగుతున్నాయి. గోవా, హర్యానా, జమ్మూ కాశ్మీర్, మేఘాలయ, ఒడిశా ముఖ్యమంత్రులు, అరుణాచల్ ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల ఉప ముఖ్యమంత్రులు, పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫుడ్ డెలివరీ సేవలు, ఆరోగ్య బీమా, అలాగే GST స్లాబ్‌లు, రేట్ల హేతుబద్ధీకరణకు సంబంధించిన మార్పులు, తదితర అంశాలను GST కౌన్సిల్ పరిశీలిస్తుందని భావిస్తున్నారు. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ రేట్లను తగ్గించడంపై కౌన్సిల్ చర్చించే అవకాశం ఉంది.

**NSD**

**----------------------------**

**సమాచార శాఖ మంత్రి**

రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు. ఈ రోజు మంత్రి ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి, సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయితో కలిసి ఖమ్మం జిల్లా కల్లూరులో ఇందిరమ్మ ఇళ్ల మోడల్ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ పథకం క్రింద మొదటి విడతగా ప్రభుత్వం నాలుగున్నర లక్షల ఇండ్లను మంజూరు చేస్తుందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. కల్లూరు మండల ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో నమూనా ఇంటి నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.

**PTC**

-------------------------

## Power

BRS ప్రభుత్వ హయాంలో 24 గంటల విద్యుత్ సరఫరా అంశంపై ఈరోజు శాసనసభలో BRS MLA,పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు, రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మధ్య వాడి వేడి చర్చ జరిగింది. రైతు భరోసాపై జరిగిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సబ్ స్టేషన్ లాగ్ బుక్స్ లో పది గంటల విద్యుత్ మత్రమే ఇచ్చినట్లు రికార్డు అయిందని విమర్శించారు. తమ ప్రభుత్వం 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేసిందన్న ప్రకటనను తారక రామారావు వెనక్కి

తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై తారక రామారావు తీవ్రంగా స్పందించారు. మంత్రి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సగటున 19.2 గంటల ఉచిత విద్యుత్ అందించినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గతంలో ప్రకటన చేసినట్లు ఆయన గుర్తు చేశారు.

**DESK**

---------------------------------------

**WORLD MEDITATION DAY**

ప్రపంచవ్యాప్తంగా ఈరోజు ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. భారత్ సహకారంతో డిసెంబర్ 21ని ధ్యాన దినోత్సవంగా పాటించాలని ఐక్యరాజ్య సమితి ఇటీవల నిర్ణయించిన నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈరోజు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో సాయంత్రం ప్రపంచ తొలి ధ్యాన దినోత్సవాన్ని రాష్ట్ర సాంస్కృతిక శాఖ అధికారికంగా నిర్వహిస్తోంది. రామచంద్ర మిషన్ అధ్యక్షుడు కమ్లేష్ పటేల్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు తదితరులు పాల్గొంటున్నారు.

**DESK**

-------------------------------

**Accident**

నల్గొండ జిల్లాలో డీసీఎం ట్రక్ ఒక దుకాణంలోకి చొచ్చుకు వెళ్ళిన కారణంగా ముగ్గురు మరణించారు. ఈ ఘటన దేవరకొండ పొలిమేరల్లో ఉన్న పెద్ద దర్గా వద్ద జరిగింది. డీసీఎం డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో వాహనం ఒక స్వీట్ షాపులోకి

దూసుకుపోయింది. దీంతో దుకాణంలో ఉన్న ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. పోలీసులు  పంచనామా నిమిత్తమై మూడు మృతదేహాలను దేవరకొండ గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించారు. బాధితులు సూర్యాపేట జిల్లా ఎర్రవరం గ్రామస్తులని పోలీసులు తెలిపారు. డీసీఎం డ్రైవర్ ని పోలీసులు అరెస్ట్ చేశారు.

**PTC/NLG**

-----------------------

**Weather**

సోమవారం నుంచి రాష్ట్రంలో సాధారణం నుంచి ఒక మోస్తరు ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. రానున్న మూడు రోజులలో కనిష్ట ఉష్ణోగ్రతలలో సాధారణ స్థాయి కంటే మూడు నాలుగు డిగ్రీలు పెరగవచ్చని అంచనా వేసింది. ఆదిలాబాదులో నిన్న అత్యంత కనిష్ట ఉష్ణోగ్రత 13.2 డిగ్రీల సెల్సియస్ గా నమోదయింది.

**DESK**

-----------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 21st DECEMBER 2024**
**SDP:BSR (Released at 15:50) PAGE NO: 01.**

**PRESIDENT :**

President Droupadi Murmu left for New Delhi after her five-day southern sojourn ended today. She was given a warm send-off by Governor Jishnu Dev Varma, Union Minister Kishan Reddy, Minister Seethakka and dignitaries at Air Force Station in Hakimpet on the city outskirts. During her five-day sojourn, the President participated in several programmes including the convocation ceremony, inauguration /laying of the foundation of various initiatives at Rashtrapati Nilayam.

She also presented the President's Colours to the College of Defence Management, Secunderabad in the city and met the dignitaries, apart from hosting 'At Home' in which Chief Minister, Ministers and officials participated. Earlier, Haryana Governor Bandaru Dattatraya paid a courtesy visit to President Draupadi Murmu at Rashtrapati Nilayam, Bollarum, Secunderabad this morning. During the meeting, Dattatraya presented a statue of Lord Krishna in his Virat form. During the visit, the Governor also apprised the President about the successful organization of the International Gita Mahotsava in Kurukshetra. 13 PN

**SEETHAKKA :**

State Panchayat Raj Minister Dr Danasari Anasuya Seethakka accused the BRS government of systematically creating obstacles for farmers and mismanaging agricultural policies. During a short discussion on Rythu Bharosa (formerly Rythu Bandhu) in the Telangana Assembly today, Seethakka pointed out several issues faced by farmers under the previous BRS regime. She recalled instances when farmers were allegedly warned against cultivating paddy with threats such as "Vari esthe Uri" (Cultivate paddy and you will be punished). Addressing the issue of tenant farmers the minister called for a comprehensive land survey across the state, pointing out that many land owners, including individuals earning high salaries, have unfairly claimed Rythu Bandhu benefits. 10 SHANKAR

**WEATHER :**

Light to moderate rain or thundershowers is likely to occur at isolated places in the State from Monday. The Meteorological Centre in its daily weather report said minimum temperatures are likely to be 3- 4 degrees celsius above normal during the next 3 days. The lowest minimum temperature of 13.2 degrees Celsius was recorded at Adilabad yesterday, the report added. 05 T:28 PN

**CM- RYTHU BANDHU:**

Chief Minister Revanth Reddy alleged that the BRS regime had misused the Rythu Bandhu scheme, allocating 22,600 crore rupees to non-cultivable lands. During a short discussion on "Rythu Bharosa" (formerly Rythu Bandhu) in Assembly today, Chief Minister criticised the previous BRS government for deviating from the scheme's original intent, which was to provide investment support exclusively to active farmers. He pointed out that funds under Rythu Bandhu were distributed to uncultivated lands, including layouts, roads such as Rajiv Rahadri and Srisailam Highway, and lands used for crushers and mining activities. Accusing the previous government of favouritism, he said, fake passbooks were created to claim Rythu Bandhu funds, resulting in the looting of thousands of crore rupees. Followers and relatives of BRS leaders benefited unfairly, he alleged. Later the house was adjourned sine die. 12 PN

**POWER :**

A heated argument broke out between BRS MLA and Working President K T Rama Rao and Roads and Building Minister Komatireddy Venkata Reddy in the Legislative Assembly today on 24-hour electricity supply in the State during the BRS regime. During a short discussion on the Rythu Bharosa scheme in the House, Minister Komatireddy Venkata Reddy made critical remarks saying during BRS rule, sub-station log books recorded only 10 hours of power supply. He challenged Rama Rao to withdraw his statement that 24-hour electricity was provided during his government. Responding strongly Rama Rao accused Minister of misleading Assembly and pointed out that Deputy Chief Minister Bhatti Vikramarka had previously acknowledged that an average of 19.2 hours of electricity was provided during the BRS rule. 10 SHANKAR

**A C C I D E N T:**

In an accident in Nalgonda district, three persons were killed when a DCM truck rammed into a roadside shop. The incident occurred near Pedda Dargah on

the outskirts of Devarakonda Town in the district. According to police, the DCM driver lost control of the vehicle and rammed into a sweet shop. Three persons sitting in the shop died on the spot. Police shifted the bodies to Government Hospital Devarakonda for autopsy. The victims were residents of Yerravaram village in Suryapet district. The incident occurred when they were sitting near the dargah. The police arrested the DCM driver. 07 T & U:57 PN



**DAY:**

First-ever World Meditation Day is being observed today, marking a global initiative to promote well-being, peace and mindfulness across nations. The day highlights the practice's universal potential to address contemporary global challenges, including stress, violence, and societal discord. Recently the United Nations General Assembly unanimously adopted a resolution, co-sponsored by India, to designate 21st of December as World Meditation Day. In Hyderabad at Gachibowli Stadium, World Meditation Day was observed. State Tourism and culture department held the event. The Meditation was held under the mentorship of Kamlesh Patel President of Sri Ramachandra Mission. Chief Minister Revanth Reddy participated in the event. 09

NSD/PN

**STAMPEDE :**

Chief Minister Revanth Reddy lambasted the film fraternity for their irresponsible behaviour over the stampede during the screening of 'Pushpa 2' in Sandhya Theatre in Hyderabad and asked them not to be inhuman.Speaking in the Assembly today, Revanth Reddy said the attitude of the Telugu film fraternity was nothing less than inhuman as none of them responded to the death of Revathi, the mother of the ten year old boy who died in the stampede while her son battling for his life in the hospital even after 11 days after the incident. Despite the denial of permission the film hero went ahead and visited the theatre in violation of rules, he said. Questioning the callous and indefensible attitude of

Allu Arjun, the Chief Minister said the hero despite being aware of the stampede and a woman already killed preferred to watch the movie in the theatre. When the police informed him about the incident and asked him to leave the premises to avoid commotion and stampede he refused to leave. Meanwhile, the State Government decided that permission will no longer be granted for benefit shows for films, as was done previously. This announcement was made in the Assembly today by Cinematography Minister Komatireddy Venkata Reddy. He said that the arrest of the film actor led to a widespread fuss. He claimed that Allu Arjun acted irresponsibly in the incident. 17 T & U:83

SHANKAR



**GST COUNCIL:**

The 55th GST Council meeting is underway in Jaisalmer in Rajasthan under the Chairmanship of Union Finance Minister Nirmala Sitharaman. Chief Ministers of Goa, Haryana, Jammu and Kashmir, Meghalaya and Odisha, Deputy Chief Ministers of Arunachal Pradesh, Bihar, Madhya Pradesh and Telangana and Finance Ministers from the States and Union Territories are attending the meeting. Our correspondent reports that several important decisions related to GST and Tax slab may be taken in the meeting. 06 T:89

NSD

## HEAD LINES

01.Chief Minister Revanth Reddy alleges that the BRS regime had misused the Rythu Bharosa (Previously Rythu Bandhu) scheme, allocating 22,600 crore rupees to non-cultivable lands.

02.Chief Minister lambasts the film fraternity for their irresponsible behaviour over the stampede during the screening of 'Pushpa 2' in Hyderabad and asked them not to be inhuman.

03.President Droupadi Murmu leaves for New Delhi after her five-day southern sojourn ends today.

04.First-ever World Meditation Day is being observed today, marking a global initiative to promote well-being, peace and mindfulness across nations.

**<u>O R D E R</u>**

CM-RYTHU BANDHU → STAMPEDE → PRESIDENT →

SEETHAKKA →/////BREAK//// → POWER

→

ACCIDENT → DAY → WEATHER

→

GST COUNCIL → AND OTHER ITEMS ( IF ANY) →